# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శుక్రవారం, 16 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 164 పేజీలు 08 వెల : 6/-




## తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

- వివిధ ప్రాజెక్టులకు అటవీశాఖ అనుమతులివ్వండి
- కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం వినతి
- హైదరాబాద్ బస్సుల్ని ఈ-మోడల్లోకి మారుస్తాం
- దీనికి సహకరించండి.. కుమారస్వామికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ : రాష్ట్రంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల్లో మోదీ ప్రభుత్వం నుంచి సహకారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను మంజూరు చేయాలని కేంద్రంలో ఆ శాఖ మంత్రి అయిన భూపేందర్ యాదవ్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో రాష్ట్రంలో 161 ప్రాజెక్టులు నిలిచిపోయాయని వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టం అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టుల్లో ఎక్కువగా మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఇందిరా పర్యావరణ్ భవన్‌లో భూపేందర్‌తో సీఎం భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఉన్నారు. భేటీ సందర్భంగా సీఎం పలు అంశాలన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పీఎంజీఎసవై, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోయాయని

మిగతా 5లో..

### రిజర్వ్ బ్యాంక్

# అనుమతి తీసుకున్నారా?

- నిబంధనలు ఎందుకు ఉల్లంఘించారు?
- ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌లో కేటీఆర్‌కు ఈడీ సూటి ప్రశ్న.. రిజర్వ్ బ్యాంక్ అనుమతి తీసుకున్నారా?
- మంత్రిగా నిబంధనలు ఎలా ఉల్లంఘించారు?
- మీ ఆదేశాలనే పాటించామని హెచ్ఎండీఏ
- మాజీ చీఫ్ ఇంజనీర్ చెప్పారు కదా?
- ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌పై ఈడీ ప్రశ్నలు
- అడిగిన వాటికే జవాబివ్వాలని స్పష్టీకరణ
- అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి వాంగ్మూలం ఆధారంగా ప్రశ్నలు.. స్టేట్‌మెంట్ రికార్డు
- అంతా అధికారులే చూసుకున్నారన్న కేటీఆర్
- 7.30 గంటల విచారణ.. ఈడీకి 2 డాక్యుమెంట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణలో నిబంధనలను ఎందుకు ఉల్లంఘించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సూటిగా ప్రశ్నించారు. గురువారం ఈ కేసులో తమ ఎదుట విచారణకు హాజరైన కేటీఆర్‌ను దాదాపు ఏడు గంటల పాటు జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలోని నలుగురు సభ్యులతో కూడిన ఈడీ అధికారుల బృందం విచారించింది. 48కి పైగా ప్రశ్నలను సంధించింది. ఈ సందర్భంగా ఆయన వెంట వచ్చిన న్యాయవాదిని వెలుపల రిసెప్షన్‌లోనే కూర్చోబెట్టి కేవలం కేటీఆర్‌ను మాత్రమే లోనికి తీసుకెళ్లి అధికారులు విచారించారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ ప్రారంభంలో ఉన్న కంపెనీ మధ్యలోనే ఎందుకు వైదొలిగింది మొదలుకొని లండన్‌లోని ఎఫ్ఈఓ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకునే వరకు ఎలాంటి విధానాలను అనుసరించారని ఈడీ ప్రశ్నించింది. ముఖ్యంగా, యూకేలోని ఎఫ్ఈఓ కంపెనీకి రూ.45 కోట్లను బదిలీ చేసేందుకు మీరు హెచ్ఎండీఏ మాజీ కార్యదర్శి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై ఒత్తిడిని తీసుకొచ్చారా? అని కూడా ఈడీ కేటీఆర్‌ను ప్రశ్నించినట్టు తెలిసింది. యూకే పౌండ్ల రూపంలో డబ్బులు బదిలీ జరిగినపుడు మీకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అనుమతిని తీసుకోవాలని తెలియదా? ఆ సందర్భంలో ఈ డబ్బులు బదిలీ జరిపే సమయంలో హిమాయత్‌నగర్ ఐఓబీ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారా? అని కూడా ప్రశ్నించినట్టు సమాచారం. అలాగే, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌లో హెచ్ఎండీఏను భాగస్వామ్యం చేసేందుకు మీరు ప్రభుత్వానుమతిని తీసుకున్నారా? హెచ్ఎండీఏ నుంచి ఈ-కార్ రేసింగ్ కోసం రూ.55 కోట్ల పెట్టుబడిని పెట్టాలనేది మీ స్వంత నిర్ణయమా? అని కూడా అధికారులు ప్రశ్నించారని తెలిసింది. అదే సమయంలో, గ్రీన్‌కో కంపెనీ నుంచి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ.47 కోట్లను మీరు ఎలా తీసుకున్నారు? అని ఈడీ.. కేటీఆర్‌ను ఆరా తీసినట్టు సమాచారం. కాగా, ఈడీ వేసిన పలు ప్రశ్నలకు తాను ఏది



చేసినా.. నిబంధనల మేరకే చేశాననీ, ఈ విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని కేటీఆర్ సమాధానమిచ్చినట్టు తెలిసింది.

మిగతా 5లో..

# పెట్టుబడులే లక్ష్యం..

- ఈసారి రూ.50 నుంచి రూ.60 వేల కోట్ల పెట్టుబడులే లక్షంగా ముందుకు..
- సింగపూర్‌కు బయలుదేరి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారీ పెట్టుబడులే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన కొనసాగనుంది. గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి దానికి రెట్టింపుగా రూ.50 నుంచి రూ.60 వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లింది. అందులో భాగంగా నేడు (గురువారం రాత్రి) సిఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఈ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ నుంచి గురువారం రాత్రి 10 గంటలకు బయల్దేరిన ముఖ్యమంత్రి ముందుగా శుక్రవారం సింగపూర్‌కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో సింగపూర్‌లో మూడు రోజులు సిఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో ఆయన సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్ ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు.

20 నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సులో

సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్‌కు చేరుకుంటుంది. 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడులే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి



ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయని అధికారులు కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ పెట్టుబడులను భారీగా ఆకర్శించే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి తమ బృందాన్ని సమాయత్తం చేశారు.

### తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గతేడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సిఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయలుదేరింది. దీంతోపాటు పర్యటన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బృందం ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే ముఖ్యమంత్రి బృందం విదేశీ పర్యటన నేపథ్యంలో సింగపూర్‌లో 3 రోజులు, దావోస్‌లో 3 రోజులు పర్యటించనుంది.

# మావోయిస్టుల కాల్చివేత

- రెండు కిలోమీటర్ల మేర వెంటాడిన భద్రతా దళాలు
- తెలంగాణ సరిహద్దు మారేడుబాక అడవుల్లో ఘటన
- వెయ్యిమందితో ఆపరేషన్.. భారీగా ఆయుధాల స్వాధీనం
- మావోయిస్టుల సాంకేతిక టీమ్ కమాండర్ లొంగుబాటు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ సరిహద్దులకు 15 కిలోమీటర్ల దూరంలో.. ఛత్తీసగఢ్‌లోని మారేడుబాక అడవుల్లో తుపాకులు గర్జించాయి. డీఆర్‌జీ, కోబ్రా బలగాలకు చెందిన వెయ్యిమంది నిర్వహించిన ఆపరేషన్‌లో.. తమకు తారసపడ్డ మావోయిస్టులను రెండు కిలోమీటర్ల దూరం వరకు వెంటాడి.. వేటాడి కాల్చిచంపారు. పోలీసుల కథనం ప్రకారం.. బీజాపూర్ జిల్లా పూజారికాంకేర్ సమీపంలోని మారేడుబాక అడవుల్లో మావోయిస్టులు సమావేశమైనట్లు బలగాలకు ఉప్పందింది. దీంతో.. గురువారం ఉదయం సుమారు వెయ్యి మంది డీఆర్జీ, కోబ్రా బలగాలు కూంబింగ్‌కు ఉపక్రమించాయి. ఉదయం 9 గంటల సమయంలో బలగాలకు మావోయిస్టులు తారసపడడంతో.. ఇరువైపులా కాల్పులు మొదలయ్యాయి. మధ్యాహ్నం

మిగతా 5లో..

# సైఫ్ అలీఖాన్‌కు కత్తిపోట్లు

- ముంబైలోని ఇంట్లోకి చొరబడి దుండగుడి దాడి
- మొత్తం 6 చోట్ల కత్తిపోట్లు.. పనిమనిషికీ గాయాలు
- లీలావతి ఆస్పత్రిలో శస్త్రచికిత్స.. నిలకడగా ఆరోగ్యం

ముంబై : బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై ఓ గుర్తుతెలియని దుండగుడు విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. ఆరు కత్తిపోట్లకు గురైన సైఫ్.. ప్రస్తుతం లీలావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు అత్యవసర శస్త్రచికిత్సలు చేశామని, ప్రాణాపాయం ఏమీ లేదని, రెండ్రోజుల్లో నాన్-ఐసీయూ విభాగానికి మారుస్తామని వైద్యులు తెలిపారు. దొంగతనానికి వచ్చిన దుండగుడి ప్రయత్నాన్ని సైఫ్ అడ్డుకోవడంతో జరిగిన పెనుగులాటలో కత్తితో దాడి చేసినట్లు ఆ ఇంటి పనిమనిషి చెబుతోంది. ఆమెకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్ ఇంటి పనిమనిషి ఫిర్యాదు, పోలీసుల కథనం ప్రకారం.. గురుగ్రామ్‌లోని పటౌడీ సంస్థాన వారసుడు, బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ముంబైలోని బాంద్రాలో 12 అంతస్తులు ఉన్న సత్‌గురు శరణ్ అపార్ట్‌మెంట్‌లో.. చివరి నాలుగు అంతస్తుల్లో నివసిస్తున్నారు. బుధవారం రాత్రి ఆయన భార్య, బాలీవుడ్ నటి కరీనాకపూర్, కుమారులు జహంగీర్ అలీఖాన్,

మిగతా 5లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-01-2025


## సాగు భూములపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో సాగు భూములను గుర్తించేందుకు రెవెన్యూ,వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈమేరకు సాగులో ఉన్న భూమి అయితేనే రైతు భరోసా జాబితాలో పెట్టాలని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు సూచనలతో మండల తహసీల్దార్ దన్వాల్, మండలవ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్లు ఎడపల్లి, కుర్నాపల్లి గ్రామంలో వివరాలు సేకరించారు.రైతు భరోసా అందించేందుకు వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపునకు, భూభారతి చట్టాన్ని అమలు చేయడానికి విధివిధానాల ఆధారంగా సర్వే చేపట్టడం జరిగిందని తహసీల్దార్ దన్వాల్ పేర్కొన్నారు. లేఅవుట్లో ఇళ్ల స్థలాలు,ఏవైనా గోదాములు ఉన్నట్టయితే వాటిని రైతు భరోసా నుండి తొలగించడానికి సర్వే చేపట్టడం జరిగిందన్నారు.

# బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్‌లో ముగ్గురు మొనగాళ్లు...

- సంపూర్ణ స్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే పాలాభిషేకం...
- బాన్సువాడను జిల్లా కేంద్రంగా మారుస్తామన్న పోరాట పటిమ ఏమైంది?

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి ముగ్గురు మొనగాళ్లు ఉన్నారని బారాస బాన్సువాడ నియోజకవర్గం నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్ లు తెలిపారు. గురువారం స్థానిక బారాషా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బారాస నియోజకవర్గ ముఖ్య నేతలతో కలిసి వారు మాట్లాడారు. నిజాంబాద్ ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బాన్సువాడ పర్యటనపై కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు ఆరోపించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజు, ఏనుగు రవీందర్ రెడ్డి లు ముగ్గురు మొనగాళ్లు ఏలుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ కవిత ప్రెస్ మీట్ గురించి స్థాయిలేని ద్వితీయ శ్రేణి నాయకులు విమర్శించడం సరైన చర్య కాదన్నారు. బాన్సువాడ నియోజక వర్గంలో ఏ గ్రామానికి అయినా సరే వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఆ గ్రామంలో సంపూర్ణంగా ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు జరిగిందని రుజువైతే అక్కడే ముగ్గురు నాయకులకు పాలాభిషేకం చేస్తామన్నారు. గతంలో బాన్సువాడ ను జిల్లా కేంద్రంగా మార్చాలని ప్రస్తుత ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు 100 రోజులపాటు దీక్ష చేపట్టి, నేడు అధికారంలోకి రాగానేవిషయాన్నిమర్చిపోయారా అని విమర్శించారు. గతంలో ఏవో సాకులు చెప్పి ఉద్యమాలు చేశారు. కానీ ప్రస్తుతం మీరు, మీ పార్టీ అధికారంలో ఉంది. మీరు వెంటనే స్పందించి బాన్సువాడను జిల్లా కేంద్రంగా మార్చేందుకు కృషి చేయాలని గుర్తు చేశారు. బాన్సువాడను బంగారు వాడగా మార్చడానికి 10,000 కోట్ల రూపాయల నిధులు కెసిఆర్ బారాస ప్రభుత్వంలో మంజూరు చేయలేదని ప్రశ్నించారు. ద్వితీయ శ్రేణి నాయకులను రాష్ట్ర, జిల్లా, స్థాయి పదవుల్లోఎరుగనీయకుండా చేయడంలో పోచారంకి మించిన నాయకుడు లేదని ఆరోపించారు. మిత్రుని అంత్యక్రియలకు హాజరు కావడానికి ప్రత్యేకంగా హెలికాప్టర్ ఇచ్చి పోచారం కు పంపిన ఘనత కేసీఆర్ది అని అన్నారు. బాన్సువాడ పట్టణంలో వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్ అంశాలను తీవ్రంగా ఖండించారు. టీటీడీ సాక్షిగా కేసీఆర్ ముందు ఇచ్చిన మాట ను పోచారం నిలబెట్టుకోలేకపోయారన్నారు. ఆపద సమయం లో పార్టీకి అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన పరిస్థితుల్లో పదవుల కొరకు పార్టీ మారడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు? తెలంగాణ ప్రజలు అప్పగించిన ప్రతిపక్ష హోదా బాధ్యతలు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల్లో చైతన్య స్ఫూర్తి నింపుతామని తెలిపారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తదనంతరం ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు శివకుమార్ సూరి, రమేష్ యాదవ్ ,బురిగారి మహేష్, ఆటో మౌలా, గౌస్, చాకలి సాయిలు ,కుమ్మరి దత్తు తదితరులు, పాల్గొన్నారు.

# బీడీ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### యూనియన్ అధ్యక్షుడు వై. ఓమయ్య పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఈనెల 30, 31వ తేదీలలో కోరుట్ల పట్టణంలో జరిగే రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వై. ఓమయ్య మాట్లాడుతూ బీడీ కార్మికుల సంక్షేమం కోసం గత 50 సంవత్సరాలుగా నిరంతరం పోరాడుతూ కార్మికుల చట్టాలు సాధించిపెట్టిన ఏకైక ఫెడరేషన్ ఏఐటీయూసీ కి సంబంధించి బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అని నా ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు కోరుట్ల పట్టణంలో జరుగుతున్నందున జిల్లాలోని బీడీ కార్మికులు, టేకేదారులు, బట్టి కార్మికులు, గుమస్తాలు ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ మహాసభల్లో బీడీ పరిశ్రమపై జీఎస్టీ నెత్తివేయాలని నెల 26 రోజుల పని నాణ్యమైన తునికాకు, తంబాకు వేయాలని, ఈపీఎఫ్ ద్వారా రాజీనామా చేసిన కార్మికులకు 6000 కనీస పెన్షన్ అమలు చేయాలని, 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిను ఏర్పాటు చేయాలని, ఎన్నికల హామీలో భాగంగా 4016 జీవన భృతి ఇవ్వాలని, అర్హులైన కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించిన ఇల్లునిర్మించి ఇవ్వాలని, తదితర డిమాండ్లపై చర్చించి పోరాట కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భానుచందర్, గౌరవాధ్యక్షుడు చక్రపాణి, మహేష్, మల్లు బాయ్, సాబేర బేగం, తస్లీమా బేగం తదితరులు పాల్గొన్నారు.




## మహిళ నుంచి గొలుసు చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం నుంచి ఆటోలో వెళుతున్న ఓ మహిళ మెడ నుంచి గొలుసు చోరీ చేశారు. మహిళ రుద్రూర్ గ్రామానికి వెళ్లే క్రమంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బస్సు కోసం ఎదురు చూస్తూ బస్సు రాకపోవడంతో ఆటోలో వెళ్ళింది.గన్ పూర్ క్రాస్ రోడ్ రాగానే తన వద్ద గల 31గ్రాముల నక్లెస్ కనిపించక పోవడంతో వెంటనే బోధన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ నిమిత్తం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మహా కుంభమేళకు అఖిల భారతీయ దండి స్వామీజీల అధ్యక్షులవారికి ఆహ్వానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రయాగరాజ్ మహాకుంభమేళలో అఖిల భారతీయ దండి స్వామీజీల రాష్ట్ర అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివాజకాచార్య పూజ శ్రీ మహేష్ పీఠాధిపతులను కుంభమేళా లో గల తెలంగా ణ ఆశ్రమానికి రావలసిందిగా వారిని మర్యాదగాపూర్వకంగా పెద్ద స్వామి వారితో వెళ్లి బాన్సువాడ దండి సుదర్శన ఆశ్రమ పీఠాధిపతి దండి స్వామిజీ వారు ప్రత్యేకంగా ఆహ్వానించారు. దాదాపు దండి పీఠాధిపతులు, మహంతులు 51 మందిని ఆశ్రమానికి రావాలని అందరికీ ఆహ్వానం అందించడం జరిగిందని దండి స్వామిజీ తెలిపారు. ధర్మో రక్షతి రక్షిత. మహా కుంభమేళకు తెలంగాణ వాసులు మరియు ఆంధ్ర, మహారాష్ట్ర వాసులు అందరికీ కుంభమేళా లో అన్ని వసతులు కల్పించమని ఇదే మా ఆహ్వానం గా భావించాలని ప్రతిఒక్కరికి స్వాగతం సుస్వాగతం పలుకుతున్నామని దండి స్వామీజీ తెలిపారు.

## స్వర్గీయ జైపాల్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ క్రియాశీల నాయకులు స్వర్గీయ జైపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం (జనవరి 16న) 83వ జయంతిసందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ అధికార నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులుషబ్బీర్ అలీ తో, కలిసి మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు, తదితరులు, పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి యం.డి ఆఫ్రోజ్ నియామకం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కేటీఆర్ సేన బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జిగా ఎండి అఫ్రో జ్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నా పై నమ్మకంతో బాన్సువాడ బిఆర్ఎస్నాయకులు జుబేర్ నాయకత్వంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అధికార పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరపున నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కెసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని, ఈ అబద్ధాల ప్రభుత్వాన్నీ గద్దె దింపేంత వరకు మా పోరాటం ఆగదని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి గా చేసేంత వరకు కెటిఆర్ సేన పనిచేస్తుందన్నారు. బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా కేటీఆర్ సేన ను బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం బాన్సువాడ బారాస ముఖ్య నాయకులు ఎండి అఫ్రోజును అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బారాస నియోజకవర్గ నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్ తో పాటు స్థానిక నాయకులు ఆటో మౌలా తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో గురువారం కాంగ్రెస్ మహిళ కమిటీనీ అరుణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహిళా కమిటీ అధ్యక్షులుగా ఆశ కవిత, ఉపాధ్యక్షురాలుగా రంగ రాజమణినీ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, ఆశ రాజయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కి వినతి

### ఎస్జీటీయూ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద తాసిల్దార్ కార్యాలయం లోగురువారంఎస్జీటీఉపాధ్యాయులు చేపట్టిన కుల గణన సర్వే రెన్యూమరేషన్, అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని, ఎస్జీటీ ఉపాధ్యాయులపట్లవ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణి గురించి, బిచ్కుంద విద్యా వనరుల కేంద్రం పనితీరు, గురించి ఎస్ జి టి యు బిచ్కుంద శాఖ తరపున సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి సబ్ కలెక్టర్ బాన్సువాడ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్జిటియు కామారెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్ అయ్యాల సంతోష్, ఎస్జిటియు బిచ్కుంద ప్రెసిడెంట్ షేక్ ఖయ్యూం, అసోసియేట్ రోటే సంతోష్,ప్రత్యేక సలహాదారు అన్సర్ ఘోరీ, ఐటీ విభాగ నిపుణులు సంఘమేశ్వార్,నాగనాథ్ ,తదితరులు, పాల్గొన్నారు.

## మున్నూరుకాపు నూతన కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని మల్లన్న గుట్ట వద్ద గురువారం మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈదులయ స్వామి, గౌరవ అధ్యక్షులు ఆకుల నర్సింలు, ఉపాధ్యక్షులు ఆకుల శివ, దొడ్లే రాజు, ప్రధాన కార్యదర్శి ఆకుల సాయిలు, జాయింట్ సెక్రెటరీ తోట రవి, పబ్బ సంజీవులు, కోశాధికారి మిద్దెల గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు క్యామ నరేందర్, తిపిరిశెట్టి భాస్కర్, గడీల లక్ష్మణ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మద్దతు..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మద్దతు క్యూ న్యూస్ లైవ్ లోకి మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు 1000 గొంతుకల ప్రోగ్రాం కి మద్దతు ఇస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మాదిగలది అసలైన పోరాటం బీసీ బిడ్డలందరూ మద్దతుగా ఉంటారు అని చెప్పిన మల్లన్న. బీసీ ఉద్యమానికి కూడా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుంది అని చెప్పిన మందకృష్ణ మాదిగ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, బీసీ సంఘం ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిసిసిఐ నిర్ణయం సరైందే: ఆకాశ్ చోప్రా

ముంబై: రానున్న సిరీస్‌లలో క్రికెటర్లందరూ ఒకే బస్‌లో ప్రయాణించాలనే నిబంధనను అమలు చేయాలని భారత క్రికెట్ బోర్డు భావిస్తోంది. ఈ నిర్ణయాన్ని భారత మాజీ క్రికెటర్, ప్రముఖ విశ్లేషకుడు ఆకాశ్ చోప్రా స్వాగతించాడు. ఈ నిర్ణయం భారత క్రికెట్‌కు ఎంతో మేలు చేస్తుందన్నాడు. సీనియర్, జూనియర్ ఆటగాళ్లు ఒకే బస్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు, మ్యాచ్‌కు బయలుదేరి వెళ్లేలా చూడాలని బిసిసిఐ ఆలోచన సరైందేనన్నాడు. గతంలో తాము క్రికెట్ ఆడే సమయంలో కూడా సీనియర్లు సచిన్, ద్రవిడ్, కుంబ్లే, గంగూలీ, లక్ష్మణ్ తదితరులు ఒకే బస్‌లో స్టేడియానికి బయలుదేరి వెళ్లే వారమని గుర్తు చేశాడు. ఇలా చేస్తే ఆటగాళ్ల మధ్య మంచి అనుబంధం ఏర్పడుతుందన్నాడు. యువ ఆటగాళ్లకు సీనియర్లపై ఉన్న భయం తొలగిపోతుందన్నాడు. అంతేగాక వారితో కలిసి ప్రయాణించడం కొత్త అనుభూతిని ఇస్తుందన్నాడు.

TIMES OF VARTHA (17-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/17/2025 6:34 AM Page 3



# మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును పునర్ నిర్మించాలి

**టియుసిఐ రాష్ట్ర బాధ్యులు**
**వనమాల కృష్ణ, సూర్యం డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మినిమం వేజెస్ అడ్వైజరి బోర్డును పునర్నిర్మించాలని టి యు సి ఐ రాష్ట్ర బాధ్యులు డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా కార్యవర్గ సమావేశం శ్రామిక భవన్, కోటగల్లిలో జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మికుల కర్తవ్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వనమాల కృష్ణ, కే. సూర్యం మాట్లాడుతూ.. కార్మిక వర్గానికి అందు తున్న వేతనాలతో వారి జీవనం కష్టంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును అన్ని కార్మిక సంఘాల ప్రాతినిధ్యంతో భర్తీ చేయాల్సింది పోయి, కేవలం ప్రభుత్వ అనుకూల ఒక సంఘంకే ప్రాతినిధ్యం ఇవ్వడం కార్మికులకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు.

మిని మం వేజెస్ అడ్వైజరీ బోర్డును వెంటనే పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాలైన ఆటో, మోటారు, హమాలి రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలను తీసుకొస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నదనీ ఆరోపించారు. అన్ని రంగాల కార్మికులకు శాస్త్రీయంగా వేతనాలను నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. నిజ జీవితాలకు సరిపడా కనీస వేతనాలు, సామాజిక భద్రత, పని గంటల తగ్గింపుకై, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా అధ్యక్షుడు ఎం. ముత్తన్న, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, ఎం. వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బీ. మల్లేష్, జిల్లా నాయకులు రవి, కిషన్, సత్యక్క, లక్ష్మణ్, మురళి, బి. లక్ష్మణ్, సాయరెడ్డి, కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రెడ్యానాయక్



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన పెద్దగండి రామనాథం బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గురువారం ఎల్లంపేట గ్రామంలోని వారి నివాసం చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దగండి రామనాథం భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి వెంట మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి రఘు,గాడిపెల్లి సోమయ్య,రవి,గండి మహేష్,వెంకటేష్,సాయి,రాజు సాయిబాబా,భద్రయ్య,అంబరీష,వీరన్న తదితరులున్నారు.

## గుండెపోటుతో బిజెపి సీనియర్ నాయకులు మృతి

**అంతక్రియల్లో పాల్గొన్న మాజీ ఎంపీ బి.బి పాటిల్**



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కొప్పుల భాస్కర్ రెడ్డి బుధవారం గుండెపోటుతో చికిత్స పొందుతూ హైదరాబాద్ హాస్పిటల్లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ మాజీ ఎంపీ బి.బి పాటిల్ భాస్కర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి అంతక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ తో పాటు మండల బిజెపి అధ్యక్షులు కుంటరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు విఠల్, ఏలేటి భూ రెడ్డి, రవి , రమేష్ రెడ్డి, బాపు రెడ్డి, ధర్మరెడ్డి, జయపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

## పట్టపగలు ఏటీఎం వాహన సిబ్బందిపై దుండగుల కాల్పులు..

**దుండగుల కాల్పులు సెక్యూరిటీ గార్డు మృతి..**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



ఇప్పటికే బాన్సువాడ నియోజకవర్గంలో రుద్రూర్, బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద, తాజాగా పిట్లంలో ఏటీఎంలకు చోరీలకు పాల్పడ్డ నిందితులు ఇప్పటివరకు పట్టుకోవడంలో పోలీసులు విపలమైనారు. ఏడాది నుంచి ఏటీఎం చోరీలకు పాల్పడ్డ నిందితులను పట్టుకోలేకపోయారు. తాజాగా కర్ణాటకలో పట్టపగలే ఏటీఎం వాహనంపై కాల్పులు జరిపి భారీ ఎత్తున డబ్బులు ఎత్తుకపోవడం కాకుండా, కాల్పుల్లో సెక్యూరిటీ గార్డు మృతి చెందిన ఘటన కర్ణాటక రాష్ట్రంలోని బీదర్లో గురువారం చోటుచేసుకుంది. డబ్బుల కోసం ఎంతటి దానికైనా తెగిస్తున్నారు దొంగలు.. ఇంతకుముందు ఇళ్లలోకి చొరబడి దొంగతనాలు చేసేవారు. కానీ ఇప్పుడు ఏటీఎం సెంటర్లను టార్గెట్ గా చేసుకుని డబ్బులు కాజేస్తున్నారు. దోపిడి దొంగలు గతంలో చాలాఘటనలు చూశాం.. ఏటీఎంలలో సీసీ కెమెరాలు తీసేసి, ఏటీఎం లో ఉన్న నగదును ఎత్తుకెళ్లిన ఘటనలు చాలా ఉన్నాయి. అంతేకాకుండా.. ఏటీఎం బాక్సులకు బాక్సులు దొంగలించిన ఘటనలు కూడా ఉన్నాయి. తాజాగా.. కర్ణాటక బీదర్ లో పట్టపగలే దారి దోపిడీకి పాల్పడ్డారు. దుండుగులు. వివరాల్లోకి వెళ్తే కర్ణాటక రాష్ట్రం బీదర్లో పట్టపగలే దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. శివాజీ చౌక్లోని ఓ ఏటీఎం కేంద్రంలో డబ్బు లు పెట్టేందుకు వచ్చిన వాహనం సిబ్బందిపై కాల్పులు జరిపారు. బైకుపై వచ్చిన ఇద్దరు నిందితులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు అక్కడి కక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. అనంతరం నగదు పెట్టెతో దొంగలు పరారయ్యారు. అందులో రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచా రం. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయా నికి అతి సమీపంలో సంఘటన జరగడం విశేషం.

## క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలను సేకరించాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమమంతు**
**సిరికొండ, ధర్పల్లి మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. సేకరించిన వివరాలను వెంటవెంటనే తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని ఆయా గ్రామాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటిస్తూ, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలుశిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్




డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధించారు. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపినప్రకారం వివరాలు ఇలావున్నాయి. మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుపడ్డారు. వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, వారిలో ఒకరికి రెండు రోజులు, ఇంకొక్కరికి ఒకరోజు జైలు శిక్ష విధించారని, మాక్లూర్ ఎస్ ఐ రాజశేకర్ తెలియజేశారు

## సయ్యద్ నయీమ్‌కు వెటరన్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యతలు


**ప్రకటించిన విక్యాట్ స్టేట్ సెక్రటరీ సుబ్రమణ్యం**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ క్రికెటర్ సయ్యద్ నయీమ్ కు నిజామాబాద్ జిల్లా వెటరన్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యతలు అప్పగించనున్నట్లు వి బి సి ఐ మెంబర్, తెలంగాణ రాష్ట్ర వెటరన్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కన్నన్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల శైలజ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న నిజామాబాద్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెటరన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు రాష్ట్రస్థాయి, జోనల్ స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించామన్నారు. ఈ వెటరన్ క్రికెట్ విధానం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తరింపజేసే యోచ నలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ వెటరన్ క్రికెట్ అసోసియేషన్ను ప్రారంభిం చనున్నామన్నారు. ఈ అసోసియేషన్ బాధ్యతలను సీనియర్ క్రికెటర్ అయిన సయ్యద్ నయీమ్ కు అప్పగిస్తామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. అంతేకాకుండా నిజామాబాద్ వెటరన్ క్రికెట్ అసోసియేషన్ అఫిలియేషన్ను సైతం అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ క్రికెట్ అభిమానులు ఈ శుభ పరిణామాన్ని స్వాగతిస్తూ సుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలుపుతూ బాధ్యతలు చేపట్టనున్న నయీమ్ ను అభినందించారు.

## అయ్యప్ప ఆలయంలో ఉచిత సేవకులకు ఘన సత్కారం..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి రూపుడై వెలిసే అయ్యప్ప స్వామినిదర్శించుకోవడానికి 108 జ్యోతులను అయ్యప్ప ఆలయంలో వెలిగించి, శోభాయమానంగా తీర్చిదిద్దిన ఆరోగ్య శాఖ ఉద్యోగులు దోన్ కంటి సుజాత, సాయిలు దంపతులకు గురు స్వాములు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. సాయిలు స్వామి నిజాంబాద్ నుంచి వచ్చి దీపపు నూనె, వత్తులు తీసుకుని వచ్చి దీపాలు వెలిగించడం గొప్ప విశేషం. అలాగే బాన్సువాడ అయ్యప్ప స్వామి ఆలయంలో అభరణాల ఊరేగింపులో బాణసంచాలు, కాకర్స్ సేవలో రుద్రంగి గంగాధర్, రుద్రంగి ప్రకాష్ లు మండల పూజ కు 20 వేల రూపాయల టపాకాయలు ఉచితంగా ఇవ్వడం జరిగింది వారికి గురుస్వాములు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా అల్పాహార దాతలు స్వీట్ దాతగా శ్రీ లక్ష్మణ్ స్వామి సేవ చేసినందుకు వారికి సన్మానించారు. అయ్యప్ప స్వామి అభరణాలు ఊరేగింపులో మొదటగా పెద్ద గురుస్వామి శ్రీ బెజగం శంకర్ గురుస్వామి అభరణాల ఊరేగింపులో పాల్గొని తర్వాత గురు స్వాములకు అప్పగించారు. ఇలా ఎందరో అయ్యప్పస్వామి మండల పూజ కు మరియు అయ్యప్ప ఆలయం లో నెయ్యభిషేకం మరియు స్క్రీన్ పై జ్యోతి దర్శనం తదితర కార్యక్రమాలకు సేవలు చేసిన వారిని గుర్తించి అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : దుబాస్ రాములు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

.తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బాన్స్వాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయం ప్రక్కనగల నాయి బ్రాహ్మణ ఫంక్షన్ హాలులో బాన్సువాడ డివిజన్ స్థాయి భవన నిర్మాణ కార్మికుల సదస్సు ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు డి శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న ఆన్లైన్ సమస్యలను కార్మిక శాఖ ఉన్నతాధికారులు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. 2024 ఆగస్టు సెప్టెంబర్ లలో లేబర్ కార్డులు, డెలివరీ, మ్యారేజ్, డెత్ తదితర క్లైమూలాను మీ సేవలో ఆన్లైన్ చేసి సంబంధిత కార్మిక శాఖ కార్యాలయంలో ఇచ్చిన కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయంలోని ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వలన డిలీట్ అయ్యాయని మళ్లీ మరొక్కసారి ఆన్లైన్ చేసుకోవాలని హైదరాబాద్ కార్మిక శాఖ కార్యాలయం నుండి ఫోన్ చేయడం మూలంగా మరొక్కసారి ఆన్లైన్ చేసుకోవడానికి కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ అయినా వాటిని కార్మికుల ఖాతాకు డబ్బులు పడేటట్లు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని పేర్కొన్నారు. వెల్ఫేర్ బోర్డులో జమ అయిన డబ్బులను కార్మికుల సంక్షేమం కొరకే ఖర్చు చేయాలని ఆయన తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు భవన ఇతర నిర్మాణ కార్మికులు సంఘటితంగా ఐక్యంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు డెలివరీ, వివాహ కానుక, సహజ మరణం తదితర సంబంధించిన వాటికి డబ్బులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు డి శంకర్, కమ్మరి రాములు, శ్రీనివాస్, సామెల్, చెన్నం గారి సురేష్, లక్ష్మి, సాయవ్వ తదితరులున్నారు

## పల్లె గంగారెడ్డిని సన్మానించిన మాజీ బీజేపీ అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

పల్లె గంగారెడ్డిని మాక్లూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్ సన్మానించారు. పల్లె గంగారెడ్డి జాతీయస్థాయిలో పసువు బోర్డు మొట్టమొదటి చైర్మన్ గా నియమితులైనందుకు, అంకాపూర్ లో గల ఆయన సొంత ఇంటికి వెల్లి, మాక్లూరు మండల బిజెపి నాయకులు శాలువాతో ఘంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వాన్ని పట్టుబట్టి మెప్పించి పసుపు బోర్డు కార్యాలయాన్ని నిజామాబాద్ కు మంజూరు చేయించినందుకు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలోసురేష్ నాయక్ తోపాటు, మాక్లూర్ మాజీ ఎంపీటీసి ఒడ్డెన్న జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు నర్సాగౌడ్, మాక్లూర్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, పీర్ సింగ్ ప్రళయ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (17-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/17/2025 6:34 AM Page 4





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
17-01-2025



# తెస్తామన్నది స్పైస్ బోర్డ్... వచ్చిందేమో పసుపు బోర్డు..

- పసుపు బోర్డు అంబాసిడర్ కార్ అయితే స్పైస్ బోర్డు బెంజ్ కార్ అన్నాడు అరవింద్
- పసుపు బోర్డు కోసం ప్రతిపాదనలతో లేఖలు రాసింది కాంగ్రెస్ మంత్రి తుమ్మల
- కేంద్రం పసుపు బోర్డు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం
- దీని వెనుక రైతు ఐక్యవేదిక, కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీల పోరాట ఫలితమే
- విలేకరుల సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

2019 సంవత్సరంలో ఎంపీ ధర్మపురి అరవింద్ స్పైస్ బోర్డు తెస్తాను అన్నాడు కానీ కేంద్రం తాజాగా ప్రకటించి ఇచ్చింది మాత్రం పసుపు బోర్డు అని, దీని వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమేయం కచ్చితంగా ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 సంవత్సరంలో ఎంపీ అరవింద్ నిజామాబాద్ ప్రజలకు, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు కంటే స్పైస్ బోర్డు ఎక్కువ అని.. పసుపు బోర్డు అంబాసిడర్ కార్ అయితే స్పైస్ బోర్డు బెంజ్ కార్ అని అరవింద్ చెప్పిన సందర్భాలను వార్త ప్రసారాల్లో వచ్చిన ఆధారాలను ఎమ్మెల్యే భూపతిరెడ్డి చూపించారు. జాతీయ పసుపు బోర్డు కేంద్రం పరిధిలో ఉంది కాబట్టి నిజామాబాద్ కు పసుపు బోర్డును ప్రకటించడం పట్ల దీనిని సాదరంగా స్వాగతిస్తున్నామన్నారు. కానీ దీని వెనుక



పసుపు రైతులు, కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ వింగ్, కాంగ్రెస్ పార్టీల పోరాటం ఉందన్నారు. ఇదిలా ఉండగా 2019 సంవత్సరం నుంచి ఇప్పటివరకు పసుపు రైతులకు, ఎర్ర జొన్న రైతులకు కనీసం మద్దతు ధర కల్పించలేదన్నారు. అంతేకాకుండా గత మూడు సంవత్సరాల క్రితం బోర్డు పెట్టారు కానీ దానికి సంబంధించిన విధి విధానాలు ఏమీ లేవని, దీంతో రైతులకు ఎటువంటి మేలు జరగలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు ఏర్పాటు చేసుకున్న పసుపు బోర్డు లో సైతం పసుపు రైతులు గాని ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గుట్టు చప్పుడు లేకుండా ఆగమే గల మీద ఈ పసుపు బోర్డును ప్రారంభించడంలో ఆయన సందేహాన్ని వ్యక్తం చేశారు. ఈ పసుపు బోర్డు పేపర్ కే పరిమితం కాకుండా రైతులు కోరుకున్నట్లుగా రైతులను భాగస్వాములను చేస్తూ అన్ని రంగాల్లో లాభసాటిగా నాణ్యమైన విధంగా రైతులకు పరిజ్ఞానాన్ని అందించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎంపీ అరవింద్ వ్యాఖ్యానించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఒక మంత్రి అయిన తుమ్మల నాగేశ్వరరావు వయసులో పెద్దవాడైనప్పటికీ పద్ధతి లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, పెద్దలను గౌరవించడం మన పద్ధతి అని గుర్తు చేస్తూ ఈ విషయంలో అరవింద్ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇప్పుడు కేవలం 20 వేల ఎకరాలు కూడా పసుపు సాగు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయిన పాలనతోనే పసుపు రైతులు నష్టపోతున్నారన్నారు. ఒకవేళ బిజెపి ప్రభుత్వం ఈ పసుపు బోర్డు ఇస్తే స్పైస్ బోర్డు రీజియన్ ఆఫీస్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. పసుపు బోర్డుతో అంబాసిడర్ కార్ ఎందుకు... స్పైస్ బోర్డు బెంజ్ కార్ అని పోల్చిన అరవింద్ మాట ల్లో ప్రస్తుత పరిణామాల్లో వాస్తవం లేదన్నారు. అలాంటప్పుడు పసుపు బోర్డు తేవడంలో మీ ప్రమేయం ఏముందని ప్రశ్నించారు. పసుపు బోర్డు తెచ్చామని డప్పులు కొట్టుకునే మీరు దీనిని సవరించుకోవాలని సూచించారు. దీన్నిబట్టి చూస్తే భారతీయ జనతా పార్టీ అన్ని అబద్ధాలతో పబ్బం గడుపుతుందని ఆరోపించారు. బిజెపి అంటేనే భారతీయ జూటా పార్టీ అని విమర్శించారు. దీనికి ఉదాహరణగా అమిత్ షా అంబేద్కర్ ను కించపరిచే విధంగా విమర్శించడం, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వాళ్లు స్వాతంత్ర ఉద్యమాన్ని విమర్శించడం, అమరవీరులను కించపరచడం, అంతేకాకుండా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏకంగా రాజ్యాంగాన్ని కించపరుస్తూ వ్యాఖ్యానించిన సందర్భాలు బిజెపి రాజకీయ చరిత్రలో నెలకొనడం యావత్ భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని సూచించారు. పసుపు బోర్డు కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి రాసిన లేఖలో నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్పల్లి మండల కేంద్రంలో పరిశోధన కేంద్రం ఉన్నందున అక్కడ సౌకర్యవంతం సదుపాయాలు ఎక్కువగా ఉంటాయని రాసిన ప్రతిపాదన లేఖను ఆయన ప్రస్తావించి మాట్లాడారు. పసుపు బోర్డు అవసరం లేదని అరవింద్ మాట్లాడిన వీడియోలను ఆయన ఆధారాలుగా చూపించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డెలిగేట్ చంద్రశేఖర్ గౌడ్, మునిపల్లి సాయిరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, నాయకులు విపుల్ గౌడ్, ఆది ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## సొసైటీ గోదామును తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ ప్రాథమిక సహకార సంఘం గోదామును జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తనిఖీ నిర్వహించారు .ఈ సందర్భంగా రిజిస్టర్లు, రికార్డులు,ఎరువుల నిల్వలు మొదలగు విషయాలు పరిశీలించారు .కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు, మండల వ్యవసాయ అధికారి మానస ,గ్రామ కార్యదర్శి బి చిరంజీవి ,సొసైటీ కార్యదర్శి వై శ్రీనివాసరావు ,విస్తరణ అధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, వ్యవసాయేతర భూములను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,మండల వ్యవసాయ అధికారిని మానస, గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, విస్తరణాధికారి కళ్యాణి తదితరులు గ్రామంలో సేద్యం చేసే భూములు ,సేద్యం చేయని భూములను పరిశీలించారు.

## సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీలు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం నేరడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జరిగిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, షేక్ దస్తగిరి, మట్టా రవి ,పఠాన్ సొందు, పొట్లపల్లి కోటయ్య, బండి వెంకటేశ్వర్లు, పులిపాటి భద్రయ్య, పులిపాటి వెంకన్న, మట్టా సీతారాములు, మట్టా వెంకటరావు ,మట్టా శంకర్, మట్టా వినయ్, పరికపల్లి శ్రీకాంత్, షేక్ నాగుల్ మీరా ,షేక్ ఉప్పుల్, అన్నపురెడ్డి పుల్లయ్య ,షేక్ బాబా, మట్టా హరిబాబు, షేక్ మస్తాన్ ,ఆటో గోపి ,పులిపాటి వీరబాబు, పఠాన్ పాషా ,బండి నాగేష్, బండి గోపి ,అన్నపురెడ్డి తిరుపతిరావు ,మట్టా నరేష్, మట్టా సాగర్ ,మట్టా శంకర్, మట్టా వీధిబాబు షేక్ సలాం షేక్ సుల్తాన్ ,షేక్ పాపి ,షేక్ నాగుల్ మీరా, షేక్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్పల్లిలోని ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం వందల మంది భక్తుల మధ్య అత్యంత వైభవోపేతంగా గురువారం ఆలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, ఆలయ నూతన కమిటీ చైర్మన్ గొట్టిముక్కల నాగేశ్వరరావుని కమిటీ సభ్యులు సురువు వెంకట్రావు ,గంట విద్యాసాగర్, రంగా భాస్కర్ గౌడ్, కృష్ణ, ఏంబరి శ్రీకాంత్ ముదిరాజ్ , శారద శ్రీనివాస్, ఆలయ ప్రధాన అధ్యక్షులు కె గోపాల్ శర్మ వీరందరినీ అభినందించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆలయ కమిటీలు హిందూ ధర్మ పరిరక్షణకు, సమాజ సేవకు ఉపయోగపడాలని పేర్కొన్నారు. ఆలయ కమిటీల్లో అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వవద్దని సూచించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు విదేశీ పెట్టుబడుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సాదు ప్రతాపరెడ్డి, డివిజన్ అధ్యక్షులు డివిజన్ మహిళా అధ్యక్షురాలు కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులున్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అనుమానస్పద స్థితిలో 15 సంవత్సరాల మైనర్ బాలిక అదృశ్యమైన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌతమ్ నగర్ కి చెందిన కోడావత్ లక్ష్మణ్ చిన్న కుమార్తె (15), 9వ తరగతి విద్యార్థి గత కొంత కాలంగా బ్యూటిషన్ ట్రైనింగ్ చేస్తుంది. 14న ఉదయాన అనిత కుటుంబ సభ్యులతో బాత్రూం కనీ చెప్పి వెళ్లి ఏంతకీ తిరిగి రాలేదు. దీంతో కంగారు పడ్డ కుటుంబసభ్యులు ఆమె అచూకీ కోసం వెతికినప్పటికీ ప్రయోజనం కనిపించకపోవడంతో బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా సతీష్ అనే వ్యక్తితో వెళ్లినట్టు సమాచారం. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు పొందుతున్న మన కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు...

## తిరుమల వెంకటేశ్వరుడిని వైకుంఠ ద్వారం దర్శనం

**చేసుకొన్నా కాంగ్రెస్ నాయకులు విద్యా కల్పన ఏకాంత్ గౌడ్. ..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుడిని వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్. ..

## కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా దేవాలయాల అభివృద్ధి

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు, రాన్నున్న రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని కమిటీలో పూర్తి స్థాయిలో నియామకాలు చేపడుతామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాపరెడ్డి మరియు బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఇందిరమ్మ (4) పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో చిన్న గుడూరు, గుండం రాజుపల్లీలో గ్రామ పంచాయతీ టీం సభ్యులుతో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు, ఇట్టి పరిశీలనకు గౌరవ జిల్లా కలెక్టర్ (2) గ్రామాలు ఆకస్మిక పర్యటన చేసి, నిజమైన లబ్దిదారులు కాకుండా జాగ్రత్తగా పరిశీలన చేయమని ఆదేశించారు. చిన్న గుడూరు కు సంబంధించి టీం సూపర్ వైజర్‌లు యం.రామారావు, యంపిడిఓ, ఆర్.రజని ,యంపిఓ, పంచాయతీ కార్యదర్శులు సోమన్న, శ్రీనివాస్, రాంమూర్తి, రోజా, ఆర్ఐ ఆర్.వెంకన్న, ఏఇఓ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. గుండం రాజుపల్లీ కు సంబంధించి టీం సూపర్ వైజర్‌లు మహబూబ్ అలీ,యంఆర్ఓ, డి.టి, శ్రీనాథ్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, దాస్, సాగర్,సరిత,సాగర్, సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్,ఏ ఇ ఓ సరిత పాల్గొన్నారు





**దంతాలపల్లి, నరసింహుల పేట, చిన్న గూడూర్ మండలలో విస్తృత పర్యటన**

దంతాలపల్లి మండలం ఆగపల్లి, గున్నపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి సంబంధిత వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు క్యాంప్ లు నిర్వహించాలన్నారు, సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. జనవరి 26,నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సిద్ధం కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-01-2025


## సిపిఎం ఆధ్వర్యంలో ఫండ్ క్యాంపియన్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్టీ ఫండ్ క్యాంపియన్ కార్యక్రమం గురువారం ఐదవ రోజు బోనకల్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, సీనియర్ నాయకులు బిళ్ళ విశ్వనాథం, చెన్న లక్ష్మాద్రి, సభ్యులు గడ్డికొప్పుల పుల్లయ్య తదితరులున్నారు

## తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)..

సీఎం తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు అనుమతులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వినతులకు భూపేందర్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో తిరిగే వంద శాతం బస్సులను ఎలక్ట్రిక్ మోడల్‌లోకి మార్చేందుకు సహకరించాలని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసి రేవంత్ విజ్ఞప్తి చేశారు. కుమారస్వామి కార్యాలయానికి వెళ్లి ఆయనతో సీఎం భేటీ అయ్యారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద జీసీసీ పద్ధతిలో బస్సులు కేటాయించాలని ఇప్పటికే తమ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని సీఎం ప్రస్తావించారు. హైదరాబాద్‌కు కేంద్రం కేటాయించే 2,800 బస్సులను జీసీసీతో పాటు రిట్రో ఫిట్మెంట్ మోడల్ కింద కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కార్యాలయానికి వెళ్లిన సీఎం, ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం, పొంగులేటి, ఎంపీలు బలరాంనాయక్, రఘువీర్‌రెడ్డి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్‌సీ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.

## అనుమతి తీసుకున్నారా?

(మొదటి పేజీ తరువాయి)..



తాను ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌ను హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచటానికి నిర్వహించాలని భావించాననీ, ఇందులో ఒక్క పైసా కూడా తాను అవినీతికి పాల్పడలేదని కేటీఆర్ అన్నట్లు సమాచారం. ఈ సమయంలోనే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలు కేటీఆర్‌కు సంబంధించి ఇచ్చిన సమాచారాన్ని కేటీఆర్ ముందుంచి ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ సమయంలో ఇదంతా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ కక్షతో నడిపిస్తున్న కేసు అని, ఇందులో తాను ఎలాంటి పొరపాటూ చేయలేదని కేటీఆర్ అన్నట్లు సమాచారం. అయితే, ఆర్బీఐ ఎందుకు జరిమానా విధించిందని ఈడీ అధికారులు మరో ప్రశ్న వేసినట్లు తెలిసింది. ఉదయం 10:45 గంటలకు విచారణ కోసం ఈడీ కార్యాలయానికి చేరుకున్న కేటీఆర్‌ను అధికారులు సాయంత్రం 5:45 వరకు, మధ్యలో ఒక గంట భోజన విరామం వదిలి ప్రశ్నించారు. అంతకుముందు, గండిపేట్‌లోని ఫామ్‌హౌజ్ నుంచి ఈడీ కార్యాలయానికి కేటీఆర్ తన న్యాయవాదులతో కలిసి చేరుకున్నారు. కాగా, విచారణలో న్యావాదులకు అనుమతి లేదని తెలిపిన ఈడీ అధికారులు.. కేవలం కేటీఆర్‌ను లోనికి తీసుకెళ్లి మాట్లాడారు. ఆ సమయంలో ఈడీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకొని.. కేటీఆర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. దీంతో అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసులు.. బీఆర్ఎస్ కార్యకర్తలను మొదట వెళ్లిపోవాలని చెప్పి, తర్వాత చెదరగొట్టారు. ఆ మార్గంలో రెండు వైపులా బారీకేడ్లను వేసి సాయుధ పోలీసులు పహారా కాశారు. ఆరు గంటల తర్వాత ఈడీ కార్యాలయం నుంచి కేటీఆర్.. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు వెంట రాగా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమా? సీఎంకు కేటీఆర్ సవాల్

"రేవంత్‌రెడ్డి.. నువ్వు, నేను కలిసి లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధపడదామా? ఎవరు నిజాయితీపరులో తేలిపోతుంది" అని సీఎంకు కేటీఆర్ సవాల్ విసిరారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి ఈడీ అధికారులు తనను ప్రశ్నించాక.. కార్యాలయం నుంచి సాయంత్రం వెలుపలికి వచ్చిన కేటీఆర్.. కొద్ది సేపు మీడియాతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు ఎనభై ప్రశ్నలు వేస్తే.. ఈడీ అధికారులు మరో 40 ప్రశ్నలు వేసి విచారించారని.. ఇందులో తేలింది ఏమీ లేదని కేటీఆర్ అన్నారు. ఈ కేసు విచారణ కోసం దాదాపు రూ.10 కోట్లు వ్యయమవుతున్నదని పత్రికల్లో చదివాననీ, ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే బదులు సీఎంపై ఉన్న ఏసీబీ కేసులు, తనపై మోపబడిన ఏసీబీ కేసులను నేపథ్యంగా చేసుకొని న్యాయమూర్తుల ముందు లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమవుదామనీ, దానితో ఎవరు నిజాయితీపరులో తేలిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఆ మిగిలే డబ్బులతో ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేయొచ్చని అన్నారు. ఈ కేసులో తాను వీసమెత్తు అవినీతికి కూడా పాల్పడలేదనీ, పెట్టుబడి పెట్టిన డబ్బులు ఎఫ్ఈఓ కంపెనీ వద్ద సురక్షితంగా ఉన్నాయనీ, ఇక ఇందులో అవినీతి ఎక్కడిదని కేటీఆర్ ప్రశ్నించారు.

ఆయనపై గతంలో ఏసీబీ, ఈడీ కేసులు నమోదైన దృష్ట్యా.. నాపై కూడా ఇలాంటి కేసులు పెట్టించి రేవంత్‌రెడ్డి రాజకీయ కక్ష తీర్చుకుంటున్నాడని కేటీఆర్ ఆరోపించారు. తనను ఎన్నిమార్లు విచారణకు పిలిచినా.. ఈడీ, ఏసీబీల వద్ద హాజరవుతాననీ, తనకు భారత న్యాయవ్యవస్థ పట్ల పూర్తి నమ్మకం, విశ్వాసం ఉన్నదని ఆయన అన్నారు.

## మావోయిస్టుల కాల్చివేత

(మొదటి పేజీ తరువాయి)..

మూడు గంటల వరకు కాల్పులు కొనసాగాయి. ఓ దశలో తమవైపు నష్టం జరుగుతున్నట్లు గుర్తించిన మావోయిస్టులు అడవుల్లోకి వెళ్లగా.. బలగాలు వారిని రెండు కిలోమీటర్ల దూరం వరకు వెంటాడాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 12 మంది మావోయిస్టుల మృతదేహాలను, భారీగా ఆయుధాలు, మందుపాతరలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులను గుర్తించాల్సి ఉందన్నారు. మృతుల్లో తెలుగువారు ఉండిఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారానికి వివరాలు తెలుస్తాయని చెప్పారు. కాగా.. ఈ ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 20 మంది నక్సల్స్ మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ ఐజీ కార్యాలయం తెలిపింది. ఈ నెల 12న బీజాపూర్‌లో జరిగిన నేషనల్‌పార్క్ ఎన్‌కౌంటర్లో ఐదుగురు, సుకుమా జిల్లా పాలగూడ అడవుల్లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు చొప్పున మావోయిస్టులు మృతిచెందినట్లు గుర్తుచేసింది.

### కమల్‌దాస్ ఉసెండీ లొంగుబాటు


మావోయిస్టు పార్టీలో టెక్నికల్ టీమ్ కమాండర్‌గా పనిచేస్తున్న గింజురాం అలియాస్ కమల్‌దాస్ ఉసెండీ గురువారం ఛత్తీసగఢ్‌లోని కొండగావ్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 27 ఏళ్లుగా ఇతను నక్సల్‌బరి ఉద్యమం, మావోయిస్టు పార్టీలో పనిచేశాడు. మిలీషియా సభ్యుడుగా కూడా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం టెక్నికల్ టీమ్ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. కమల్‌దాసపై రూ.25 లక్షల రివార్డు ఉందని, ప్రభుత్వం తరపున ఇతనికి ప్యాకేజీని అందజేస్తామని పోలీసులు వెల్లడించారు.

# వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం...

- గచ్చు బాయ్ పెట్రోల్ బంక్ వద్ద ఇండికేటర్స్ వేయని లోడ్ లారీ డ్రైవర్....
- రెప్పపాటున లారీ వెనుక భాగంలోకి దూసుకెళ్లిన కారు
- తల్లి కూతురు అక్కడికక్కడే మృతి.. మిగతా వారికి తీవ్ర గాయాలు..
- కారు ముందు సీట్లో ఇరుక్కుపోయిన వారిని జెసిపి సహాయంతో వెలికితీత
- మృతురాలి మరిది ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు దర్యాప్తు..
- భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, ఎస్ హెచ్ ఓ సంతోష్ కుమార్ వెల్లడి







టైమ్స్ ఆఫ్ వార్త యాదాద్రి


యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయగిరి శివారు గచ్చుబావి ప్రక్కన వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి వద్ద గురువారం ఉదయం 6:30 గంటలకు రోడ్డు ప్రమాదం సంభవించింది.వరంగల్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న లోడ్ లారీ గచ్చు బావి సర్వీస్ రోడ్డు ప్రక్కన కలిగి ఉన్న హెచ్ పై పెట్రోల్ బంక్ లోపలికి వెళ్లేందుకు ఎటువంటి లెఫ్ట్ సైడ్ సిగ్ లైట్లు వేయకుండా ఆకస్మాత్తుగా ఆగి ఉంది. మహబూబాద్ జిల్లా కేసముద్రం గ్రామానికి చెందిన భూక్యా సంతోష్ హైదరాబాదులో క్యాప్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ జీవన ఉపాధి చేసుకునేవాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా తన స్వగ్రామానికి వెళ్లి హైదరాబాదులోని అంబర్ పేట వెళ్లేందుకు కారులో కుటుంబ సమేతంగా కారులో వెళుతున్నారు. భూక్యా సంతోష్ కారు నడుపుతుండగా ప్రక్క సీట్లు భార్య అనూష(28) కూతురు చైత్ర (7) కూర్చోగా. వెనుక సీట్లో సంతోష్ బావ రవి, అక్క భవాని కూర్చున్నారు. మృత్యు శకటం రూపంలో కారు ముందు ప్రయాణిస్తున్న లోడ్ లారీ కస్మాత్తుగా హెచ్‌పి పెట్రోల్ పంపులో వెళ్లేందుకు స్పీడ్ లో ఉన్న లారీ వెనుక భాగంలో ఎటువంటి ఇండికేటర్స్ లైట్లు వేయకుండా స్లో చేసుకోవడంతో వెనుక వైపు నుండి వస్తున్న కారు రెప్పపాటున లారీ వెనుక భాగంలో దూసుకుపోయింది. కారు నుజ్జు నుజ్జు ఆయింది, కారు డ్రైవింగ్ చేస్తున్న భూక్య సంతోష్ భార్య అనూష, ఏడు సంవత్సరాల కూతురు చైత్ర అక్కడికక్కడనే మృతి చెందారు. అదృష్టవశాత్తు ప్రమాదం జరగగానే డ్రైవర్ పక్కన ఉన్న డోర్ తెరుచుకోవడంతో భూక్య సంతోష్ గాయాలతో కింద పడిపోయాడు. వెనుక సీట్లో కూర్చున్న బావ, అక్కలకు గాయాలయ్యాయి. భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్ హెఛ్ ఓ సంతోష్ కుమార్లు హుటాహుటిన సంఘటన స్థలానికి పోలీసు బలగాలతో చేరుకున్నారు. లోడ్ లారీ వెనుక భాగంలో దూసుకుపోయి నుజ్జు నుజ్జైన కారులో లో ఇరుక్కున్న వారిని జెసిబి సహాయంతో వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారందరినీ చికిత్స కోసం అంబులెన్స్ పిలిపించి ఆసుపత్రికి తరలించారు. మృతురాలి మరిది భూక్య వెంకటేష్ ఫిర్యాదు మేరకు అశ్రద్ధతో అతివేగంగా లారీ నడుపుతూ ఎటువంటి ఇండికేటర్స్ లైట్లు వెలిగించకుండా పెట్రోల్ పంపు ముందు కస్మాత్తుగా లారీ ఆపిన డ్రైవర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## సైఫ్ అలీఖాన్‌కు కత్తిపోట్లు

(మొదటి పేజీ తరువాయి)..

తైమూర్ అలీఖాన్‌తో నిద్రకు ఉపక్రమించారు. వీరు ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. అయితే.. రాత్రి 2 గంటల సమయంలో ఓ దుండగుడు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు కిందకు దిగేందుకు ఉపకరించే ఎమర్జెన్సీ మార్గం నుంచి సైఫ్ ఇంట్లోకి ప్రవేశించాడు. ఆ మార్గం సైఫ్ కుమారుడు జహంగీర్ గదికి అనుసంధానమై ఉంటుంది. జహంగీర్ తన తల్లిదండ్రుల వద్దే ఉండడం.. ఆ గదిలో అలికిడి రావడంతో పనిమనిషి నిద్రలేచి, అక్కడికి వెళ్లింది. జహంగీర్ గదిలో దుండగుడు నక్కి ఉండడంతో.. "దొంగ.. దొంగ.." అంటూ గట్టిగా కేకలు వేసింది. దాంతో నిద్ర లేచిన సైఫ్.. ఆ గదికి చేరుకున్నాడు. అప్పటికే ఆ దుండుగు పనిమనిషిని గట్టిగా పట్టుకుని, మెడపై కత్తి పెట్టి సైఫ్‌ను బెదిరించాడు. "రూ. కోటిన్నర ఇస్తేనే ఆమెను వదులుతాను" అంటూ హెచ్చరించాడు. దీంతో సైఫ్ దుండగుడితో తలపడ్డారు. ఈ క్రమంలో పెనుగులాట జరిగింది. తేరుకున్న దుండగుడు కత్తితో సైఫ్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ అలికిడితో కరీనా, ఇద్దరు పిల్లలు, మరో పనిమనిషి అక్కడికి వచ్చేసరికి దుండగుడు వచ్చిన మార్గంలోనే పరారవ్వగా.. సైఫ్ రక్తమోడుతూ కనిపించారు. సైఫ్ వెన్నెముక, మెడ భాగంలో లోతుగా కత్తిపోట్లు కాగా.. చేతిపై, భుజంపై మరో నాలుగు గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను లీలావతి ఆస్పత్రికి తరలించారు. ఆ సమయంలో కారు సిద్ధంగా లేకపోవడంతో లేకపోవడంతో.. సైఫ్‌ను ఆటోలో తీసుకెళ్లారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో పనిమనిషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాంద్రా పోలీసులు భారత న్యాయ

## మల్లిఖార్జున దేవస్థానంలో మహా సంప్రోక్షణ



ఐనవోలు,16జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 2025 సంవత్సరం జాతర ఉత్సవాల అనంతరం గురువారం ఆలయ అధికారులు, అర్చకులు మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా శ్రీ విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనము, సంప్రోక్షణ మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకములు, అన్నపూజ మహానివేదన నీరాజన మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ సమారాదన మహదాశీర్వచనము పండిత సన్మానములు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వర్ధన్నపేట,16జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:




నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు అదనపు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు (కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ సంధ్యారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇల్లు ఉందా..?, వ్యవసాయ భూమి ఉందా, ఏం పని చేస్తారు. రేషన్ కార్డు ఉందా..? అని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్, వార్డు అధికారులు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-01-2025)MADKA_times of varha main (13-2).qxd 1/17/2025 6:34 AM Page 6



# ఎంతో మందికి ఏఎన్నార్ స్ఫూర్తి



'రోడ్లే లేని రోజుల్లో నాన్న (ఏఎన్నార్) హైదరాబాద్‌కి వచ్చి ఇంతపెద్ద అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా స్థాపించారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎంతో మంది టెక్నీషియన్లు, కొత్త ఆర్టిస్టలను, కొత్త డైరెక్టర్స్‌కు ఉపాధి కల్పించింది. ఎంతో మందికి ఏయన్నార్ స్ఫూర్తి' అని నాగార్జున అన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు అయిన సందర్భంగా నాగార్జున ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో నాగార్జున మాట్లాడుతూ, 'అన్నపూర్ణ స్టూడియోస్‌కి 50వ ఏడు మొదలైంది. ప్రతి సక్సెస్‌ఫుల్ మ్యాన్ వెనుక ఒక విమెన్ ఉంటుందని నాన్న నమ్మేవారు. ఆయన సక్సెస్ వెనుక మా అమ్మ ఉన్నారని ఆయన నమ్మకం. అందుకే ఈ స్టూడియోకి అన్నపూర్ణ స్టూడియోస్ అని పేరు పెట్టారు. స్టూడియోస్‌కి వచ్చినప్పుడల్లా అమ్మ, నాన్న ఇక్కడే ఉన్నారనిపిస్తుంది. స్టాఫ్‌ని మేము ఫ్యామిలీగా భావిస్తాం. ఇవాళ స్టూడియో కళకళలాడుతుందంటే అది అన్నపూర్ణ ఫ్యామిలీ మూలంగానే. వాళ్ళు అన్నపూర్ణ వారియర్స్. 50 ఏళ్ల క్రితం సంక్రాంతి పండక్కి అన్నపూర్ణ స్టూడియోస్ ఓపెన్ అయ్యింది. ఆ తర్వాత ప్రతి సంక్రాంతికి అమ్మ, నాన్న అన్నపూర్ణ ఫ్యామిలీతో కలసి బ్రేక్ ఫాస్ట్ చేసేవారు. ఆ ట్రెడిషన్ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది. లైఫ్‌లో నాకు, మా పిల్లలకు నాన్న పెద్ద ఇన్సిరేషన్. మా ఫ్యామిలీ ఒక్కరికే కాదు బయట చాలా మంది కూడా ఆయన వాళ్ళకి పెద్ద ఇన్సిరేషన్ అని చెబుతుంటారు' అని తెలిపారు.

# 'బ్రహ్మా ఆనందం'లో అన్నీ అద్భుతం



'మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద' వంటి హిట్ చిత్రాలతో అందరి దృష్టిని ఆకర్షించింది స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్. ఈ ప్రొడక్షన్ నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ హీరోయిన్స్‌గా నటించారు. సావిత్రి, ఉమేష్ కుమార్ సమర్పకులు. నూతన దర్శకుడు ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు. గురువారం నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో బ్రహ్మానందం మాట్లాడుతూ, 'సరదాగా, నవ్వుతూ షూటింగ్ చేశాం. మితేష్ ఫోటోగ్రఫీ అద్భుతంగా ఉంటుంది. శాండిల్య మ్యూజిక్ ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. వెన్నెల కిషోర్ అద్భుతంగా నటించారు. సెట్‌లో యాక్టింగ్ చేసేటప్పుడే నాకు నవ్వొచ్చేది. ఈ చిత్రంలో అందరూ గొప్పగా నటించారు. నా లెగసీని కంటిన్యూ చేసే వారిలో కిషోర్ ఒకరు. దివిజ ఎంతో సహజంగా నటించింది' అని అన్నారు. 'బ్రహ్మానందం అంటేనే కింగ్ ఆఫ్ కామెడీ. అన్నం ఉడికిందో లేదో ఒక్క మెతుకు చూస్తే చాలన్నట్టు.. ఈ మూవీ ఎలా ఉంటుందో చెప్పడానికి ఈ టైటిల్ చాలు' అని వెన్నెల కిషోర్ చెప్పారు. నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడుతూ, 'బ్రహ్మా ఆనందం అనే సినిమాను బ్రహ్మానందంతో చేయడం మామూలు విషయం కాదు. రాజా గౌతమ్ చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపిస్తారు. ఈ సినిమాతో నా సక్సెస్ మళ్లీ కంటిన్యూ అవుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. 'మా నాన్నతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది' అని రాజా గౌతమ్ చెప్పారు. డైరెక్టర్ ఆర్వీఎస్ నిఖిల్ మాట్లాడుతూ, ''బ్రహ్మా ఆనందం' కథను పట్టుకుని తిరుగుతున్న టైంలో రాహుల్ దొరకడం నా అదృష్టం. నా డైరెక్షన్ టీం ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. హీరో రాజా గౌతమ్ అద్భుతంగా నటించారు. ఆయన కోసమే ఈ సినిమాను నాలుగైదు సార్లు చూస్తారు' అని అన్నారు. ప్రియా వడ్లమాని మాట్లాడుతూ,'ఇంత మంచి చిత్రంలో నేను నటించినందుకు చాలా ఆనందంగా అనిపిస్తుంది' అని తెలిపారు.

# 811 టిఎంసిలలో వాటాలు తేలుస్తాం

### కృష్ణా జలాలపై ఇరురాష్ట్రాలకు తేల్చిచెప్పిన బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఫిబ్రవరి 19 నుంచి21 వరకు వాదనలు వింటామని వెల్లడి ట్రైబ్యునల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చుక్కెదురు



హైదరాబాద్ : కృష్ణా జలాల వివాదం పై తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఇరు రాష్ట్రాల మధ్య జ లాల పంపిణీపై బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు రా ష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వాటలను తే ల్చుతామని స్పష్టం చేసింది. అయితే ఈ అంశంలో ఎపి వాదనలను ట్రైబ్యునల్ పరిగణలోకి తీసుకోకపోవడం గమనా ర్హం. వాస్తవానికి రెండు రాష్ట్రాల మధ్య నీ టి పంపకాలను సవాల్ చేస్తూ ఏపీ ప్ర భుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ బ్రిజేశ్ ట్రైబ్యునల్ మాత్రం ఆ అం శాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. కాగా కృష్ణాజలాలలో 811 టీఎంసీలలో ఏపీ, తెలంగాణలకు ఎంత కేటాయించాలనే అంశంపై బ్రిజేశ్ ట్రైబ్యునల్ ఈనెల 19 వ తేదీ నుంచి 23వ వరకు విచారణ చేపట్టనున్నట్లు పేర్కొంది. సెక్షన్-3 ప్రకారం కృష్ణా జలాల అంశాన్ని విచారిస్తామని ట్రిబ్యూనల్ స్పష్టం చేసింది. సెక్షన్ - 89, సెక్షన్3 రెండింటి ప్రకారం విచారించాల ని తెలంగాణ కోరగా, ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ రెండు సెక్షన్‌లు వేర్వేరు కాబట్టి సెక్షన్3 పై సు ప్రీంకోర్టులో విచారణ ఉన్నందున సెక్షన్- 89పై విచారించాలని ఏపి ప్రభుత్వం కో రింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం అ భ్యంతరం వ్యక్తం చేస్తూ సెక్షన్%-%3 ప్రకార మే తొలుత వాదనలు వినాలని విజ్ఞప్తి చే సింది. దాంతో తెలంగాణ ప్రభుత్వ విన తి మేరకు సెక్షన్- 3 ప్రకారం తొలుత వా దనలు వింటామని ట్రిబ్యునల్ పేర్కొంది. ఉమ్మడి ఎపిలో కేటాయించిన 811 టీఎంసీలలో మెజారిటీ వాటా తమ కు కే టాయించాలని తెలంగాణప్రభు త్వం డి మాండ్ చేస్తోంది.

తెలంగాణకు 299 టీ ఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల నీటి పం పిణీ ఒప్పందానికి తాము అంగీకరించేది లేదని తెలంగాణ స్పష్టం చేసింది. దాం తో విచారణ ఫిబ్రవరి 19కి వాయిదా వేసి, ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 21 వరకు వాదనలు వింటామని ట్రైబ్యునల్ పేర్కొంది. ఇలా ఉండగా ఢిల్లీలో బుధవారం ఈ అంశంపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

### రాష్ట్ర వాటా దక్కించుకుంటాం

ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న 811 టిఎంసి కృష్ణా జలాల పంపిణీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం న్యాయమైన వాటాను దక్కించుకునేందుకు సిద్ధంగా ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆయన ప్రకటించారు.

# ప్రభుత్వ స్థలాలను ఓ మంత్రి కాజేస్తున్నారు? : రఘునందన్ రావు




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఓ మంత్రి రింగ్ రోడ్డు సమీపంలోని 85 ఎకరాల బిలాదాఖలా భూమిని తన కుటుంబ సభ్యుల పేరుమీదకు మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. మూడు తరాలుగా అక్కడే ఉంటున్న ఆ గిరిజన రైతులకు పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాటాడారు. సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రాపురం మండలం, రంగారెడ్డి జిల్లాలోని శంకర్ పల్లి మండలం మధ్య చాలా కాలంగా భూవివాదం నడుస్తోందని తెలిపారు. శంకర్‌పల్లిలోని కొండకల్, రామచంద్రపురంలోని వెలిమెల గ్రామాల మధ్య మిగిలిన సుమారు రూ.1500 కోట్ల విలువైన 85 ఎకరాలను కబ్జా చేసేందుకు ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల భూములు కాపాడేందుకు ధరణి స్థానంలో భూమాత చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అసెంబ్లీలో పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేసిన మంత్రే ఇప్పుడు పేద ప్రజల భూములను లాక్కునేందుకు పోలీసులను అడ్డం పెట్టుకుని మహిళలు, గిరిజనులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. పేదలకు జరుగుతున్న ఈ అన్యాయాలపై ఎవరైనా మాట్లాడితే పోలీసులను అడ్డం పెట్టుకుని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఆ భూముల్లోకి ఎవరు వెళ్లొద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా పోలీసుల చేత బలవంతంగా గ్రామాలను ఖాళీ చేయిస్తున్నారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా పోలీసులు మూడు రోజులుగా వెలిమెల ఊరవుతల డ్యూటీ చేస్తూ ప్రభుత్వ భూములను ఓ బాడా వ్యక్తికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రేపు తాము ఈ ప్రాతాన్ని పరిశీలించబోతున్నామని తెలిపారు. చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంలోని అమాత్యులు కొందరు హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్నా ఖాళీ స్థలాలు, పేదల స్థలాలు కాజేస్తున్నారని దుయ్యబట్టారు.

# ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు గ్రీన్ సిగల్

### కేంద్ర మంత్రివర్గం ఆమోదం
### రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్
### స్టీల్‌ప్లాంట్‌పై క్యాబినెట్‌లో చర్చ

న్యూఢిల్లీ : ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి, 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫారసులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానుంది. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి.వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మెన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియామ కం జరగనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిదో వేతన సంఘంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర క్యాబినెట్ సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ గురువారం సమావేశమైంది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రి వర్గ నిర్ణయాలను వెల్లడించారు. ప్రధానంగా భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దాదా పు రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్ ఏర్పాటుకు గ్రీన్‌సిగల్ ఇచ్చింది. రోదసిలోకి మానవు డిని పంపే ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎన్‌జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఆయన తెలిపారు.

### స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర మంత్రివర్గంలో చర్చ..!



వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు తెలిసింది. స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణ కోసం ఆర్థిక మద్దతు ఇచ్చే విషయంపై చర్చ జరిగిందనీ, అయితే అది అప్పు రూపంలోనే ఇస్తారని తెలిసింది. అయితే మంత్రివర్గం సమావేశంలో చర్చపై కేంద్రం అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు. మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, స్టీల్‌ప్లాంట్ అంశం గురించి ఎటువంటి ప్రకటనా చేయలేదు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి విలేకరుల సమావేశం పెడతారని చర్చ జరిగింది. అయితే దాన్ని మళ్లీ రద్దు చేశారు. నేడు (శుక్రవారం) విలేకరుల సమావేశం నిర్వహిస్తారని తెలుస్తోంది.

# షిరిడీలో రోడ్డు ప్రమాదం.. నలుగురు మోత్కూర్ వాసులు మృతి

ముంబయి: మహారాష్ట్రలోని షిరిడీ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్-కారు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన పది మందిని ఔరంగాబాద్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతులు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. కొండగడపకు చెందిన ఓ కుటుంబం రెండో రోజుల క్రితం షిరిడీకి వెళ్లారు. మృతులు ఒకే కుటుంబానికి చెందిన ప్రేమలత(59), ప్రసన్న లక్ష్మి(45), అంకిత(20), నందన్(6నెలలు) గా గుర్తించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

